‘పది’లో ప్రభుత్వ పాఠశాలల హవా

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో గిరిపుత్రులు సత్తా చాటారు. కార్పొరేట్‌కు దీటుగా సర్కారు పాఠశాలలు ఉత్తమ ఫలితాలు సాధించాయి. ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక శ్రద్ధ వలన ఉత్తీర్ణత శాతం మెరుగుపడినట్టు నిపుణులు చెబుతున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం నాటికే విద్యార్థులకు పుస్తకాల పంపిణీ, ముందస్తు ప్రణాళికలతో విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణ, సకాలంలో సిలబస్ పూర్తి, మెరుగైన బోధన, విద్యార్థుల చదువుపై ప్రత్యేక శ్రద్ధ తదితర ప్రభుత్వ నిర్దేశిత విధానాలతో ఫలితాలు బాగా వచ్చాయని మేధావులు, విద్యావేత్తలు తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు తల్లిదండ్రులు, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు అభినందనలు తెలిపారు.

అరకులోయ రూరల్ :మండలంలోని 10 పాఠశాలలకు చెందిన 759 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 321 మంది పాసయ్యారని, 42.59 శాతం ఉత్తీర్ణత నమోదైనట్టు ఎంఈవో భారతిరత్నం తెలిపారు. మండలంలోని ఎండపల్లివలస గురుకుల పాఠశాలకు చెందిన అల్లిపురం దీప్తినాయన మంచి మార్కులు సాధించినట్టు పేర్కొన్నారు. మండలంలో బస్కి పంచాయతీ దేవరపల్లి గ్రామానికి చెందిన భీమేశ్వరరావు, జమున దంపతు ల కుమార్తే కిల్లో నీలవేణి పదో తరగతిలో ప్రతిభ చాటింది. విశాఖలోని మారికవలస స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లో చదువుతోంది. ఈ సందర్భంగా విద్యార్థినికి మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పాడి రమేష్ తదితరులు అభినందించారు.

డుంబ్రిగుడ: మండలంలోని 13 పాఠశాలలకు చెందిన 536 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 178 మంది పాసయ్యారని, 33శాతం ఉత్తర్ణత నమోదైనట్టు ఎంఈవో రామచంద్రరావు తెలిపారు.

అనంతగిరి: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 686 మంది విద్యార్థులు పది పరీక్షలు రాయగా 632 మంది ఉత్తీర్ణులైనట్టు అధికారులు తెలిపారు. కేజీబీవీలో 37 మందికి 34 మంది ఉత్తీర్ణులయ్యారు. గుమ్మకోట గురుకులం పాఠశాల విద్యార్థి జె.భాస్కర రావు ఉత్తమ ప్రతిభ కనబరిచాడు.

పెదబయలు: మండలంలోని 14 ప్రభుత్వ పాఠశాలల నుంచి 577 మంది పది పరీక్షలు రాయగా 294 మంది ఉత్తీర్ణత సాధించినట్టు ఎంఈవో కె.సింహాచలం తెలిపారు. సీతగుంట గిరిజన సంక్షేమ బాలికల పాఠశాల విద్యార్థిని పోయిభ సుహాసిని మంచి మార్కులు సాధించింది. సెయింట్ ఆన్స్ పాఠశాలకు చెందిన విశాల్ , నరసింహరాజు పది పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు.

ముంచంగిపుట్టు: మండలంలో 14 పాఠశాలల నుంచి 407 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 208 మంది ఉత్తీర్ణత సాధించినట్టు అధికారులు తెలిపారు. మండలంలో 51.1శాతం ఉత్తీర్ణత నమోదైనట్టు పేర్కొన్నారు. జోలాపుట్టు జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎం.నవనీత్ ఉత్తమ ప్రతిభ కనబరిచినట్టు హెచ్‌ఎం పుష్ప తెలిపారు.

హుకుంపేట: మండల పరిధిలోని 14 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నుంచి 691 మంది పరీక్షలు రాయగా 390 మంది ఉత్తీర్ణత సాధించినట్టు అధికారులు తెలిపారు. మండలంలోని 50 శాతం ఉత్తీర్ణత నమోదైనట్టు ప్రకటించారు.

చింతపల్లి: మండలంలో పదోతరగతి పరిక్షల్లో 86 శాతం మంది ఉతీర్ణత సాధించినట్టు ఎంఈవో వనపల ప్రసాద్ తెలిపారు. మండలంలోని వివిధ ప్రభుత్వ, గురుకుల, ఆశ్రమ పాఠశాలలకు సంభంధించి 536 మంది పది పరీక్షకు హాజరుకాగా వారిలో 461 మంది ఉత్తీర్ణత పొందారన్నారు. స్థానిక బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థిని కళ్యాణి ఉత్తమ ప్రతిభ చాటినట్టు తెలిపారు.

జి.మాడుగుల: మండల పరిధిలోని ఆశ్రమ, ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 570 మంది పదో తరగతి పరీక్షలు రాయగా 322 మంది ఉత్తీర్ణత సాధించినట్టు అధికారులు తెలిపారు. గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు కె.నాని, ఏ.దినేష్ వర్మలను హెచ్‌ఎం తదితరులు అభినందించారు.

రంపచోడవరం: మండలంలోని 14 పాఠశాలల్లో 734 విద్యార్థులు పరీక్షలు రాయగా 333 పాసయ్యైనట్టు ఎంఈవో సత్యనారాయణ తెలిపారు. జెడ్పీ పాఠశాలకు చెందిన ఎం.ఎస్.సుబ్బలక్ష్మి ఉత్తమ ప్రతిభ కనబర్చింది. విద్యార్థినికి పలువురు అభినందనలు తెలిపారు.

చింతూరు: మండల పరిధిలో 10 ఆశ్రమ పాఠశాలలు, రెండు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 575 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 355 మంది ఉత్తీర్ణత సాధించగా, 61.73 శాతం ఉత్తీర్ణత నమోదైనట్టు ఎంఈవో లక్ష్మీనారాయణ తెలిపారు. చింతూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన గోడె హన్సిక ఉత్తమ ప్రతిభ కనబర్చడంతో ఆమెను హెచ్‌ఎం తదితరులు అభినందనలు తెలిపారు.


మహేష్


నీలవేణి


ఎం.చరణ్ తేజ్


ఎం.ఎస్.సుబ్బలక్ష్మి


సాయిసంపత్


జర్తా మౌనిక


జాగు రాజుకుమార్


గోడె హన్సిక


పోయిభ సుహాసిని


ఊలెం ప్రవళ్లిక

దేవీపట్నం: మండల పరిధిలోని ప్రభుత్వ, గిరిజన సంక్షేమ, గురుకుల పాఠశాలలకు చెందిన 184 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా 141 మంది ఉత్తీర్ణత సాధించారని, 77 శాతం ఉత్తీర్ణత నమోదైనట్టు ఎంఈవో మల్లేశ్వరరావు తెలిపారు. ఇందుకూరుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కుంచే మహేష్ మంచి మార్కులు సాధించడంతో పలువురు అభినందనలు తెలిపారు.

ఎటపాక: మండల పరిధిలోని మొత్తం పది ప్రభుత్వ పాఠశాలల నుంచి 255 మంది విద్యార్థులు పది పరీక్ష రాయగా 177 మంది పాసయ్యారని, 70 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ఎంఈవో నీలి బాలరాజు తెలిపారు. నెల్లిపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి. పి.సాయి సంపత్ మంచి మార్కులు సాధించడంతో పలువురు అభినందనలు తెలిపారు.

అడ్డతీగల: మండలవ్యాప్తంగా పది ఉన్నత పాఠశాలల నుంచి 367 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 218 మంది ఉత్తీర్ణులైనట్టు అధికారులు తెలిపారు. మండలంలోని 59 శాతం ఉత్తీర్ణత నమోదైనట్టు ప్రకటించారు. మండలంలోని విశ్వ హిందూ పరిషత్ ఓరియంటల్ ఉన్నత పాఠశాలకు చెందిన జర్తా మౌనిక , గురుకుల పాఠశాల విద్యార్థి జాగు రాజుకుమార్ మంచి మార్కులు సాధించారు.

వై.రామవరం: మండలంలోని 11 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 178 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 153 ఉత్తీర్ణత సాధించారని ఎంఈవో కె.తాతబ్బాయిదొర తెలిపారు. మండలంలోని 86శాతం ఉత్తీర్ణత నమోదైనట్టు పేర్కొన్నారు. దారగడ్డ గిరిజన సంక్షేమ పాఠశాల నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్టు చెప్పారు. యార్లగడ్డ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థిని ఊలెం ప్రవళ్లిక పరీక్షలో మంచి ప్రతిభ కనబర్చడంతో పలువురు అభినందించారు.


ముత్యాల రాజేష్


నవనీత్


అల్లిపురం దీప్తినయన

వీఆర్ పురం: మండలంలోని 333 మంది పదో తరగతి పరీక్షలు రాయగా 143 మంది పాసయ్యారని ఎంఈవో వి.వి.లక్ష్మీనారాయణ తెలిపారు. మండల వ్యాప్తంగా 44.4 శాతం ఉత్తీర్ణత నమోదైనట్టు ప్రకటించారు. మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్ విద్యార్థి ముత్యాల రాజేష్ మంచి మార్కులు సాధించడంతో పలువురు అభినందనలు తెలిపారు.

గంగవరం: మండలంలోని ఏడు పాఠశాలలకు చెందిన 218 మంది పరీక్షలు రాయగా 122 మంది పాసయ్యారని, 56 శాతం ఉత్తీర్ణత శాతం నమోదైనట్టు ఎంఈవో మల్లేశ్వరరావు తెలిపారు.

రాజవొమ్మంగి: మండలంలోని పది పాఠశాలలకు చెందిన 471 మంది పరీక్షలు రాయగా 327 పాసైనట్టు ఎంఈవో తాతబ్బాయిదొర తెలిపారు. జడ్డంగి జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన చక్రధర్ ఉత్తమ ప్రతిభ కనబర్చడంతో పలువురు అభినందనలు తెలిపారు.

క్లుప్తంగా

జేఏసీ మండల కమిటీ ఎన్నిక

అనంతగిరి: మండల కేంద్రంలోని జేఏసీ నాయకులు గురుదొర, సన్యాసిరావు ఆధ్వర్యంలోని మండల కమిటీ ఎన్నిక శనివారం జరిగింది. మండల కన్వీనర్ పుచ్చపుండి రామకృష్ణ, కో-కన్వీనర్లు మోస్య రంజిత్, పాంగి రవీంద్ర, చిట్టం మురళి, మహిళ కో-కన్వీనర్ రత్న ప్రియ, మహిళ కార్యదర్శి కాసులమ్మను ఎన్నుకున్నారు. గిరిజన హక్కులు, చట్టాల పరిరక్షణకు మండల కమిటీ కృషి చేస్తుందని, పలువురు తెలిపారు.


చింతూరు: ఆదివాసీ జేఏసీ చింతూరు డివిజన్ నూతన కమిటీ ఎన్నిక రాష్ట్ర చైర్మన్ బాబూరావు నాయుడు ఆధ్వర్యంలో శనివారం మండలంలోని కుమ్మూరులో నిర్వహించారు. డివిజన్ జేఏసీ చైర్మన్‌గా జల్లి నరేష్, వైస్ చైర్మన్‌గా శీలం తమ్మయ్య, మిడియం రమణమ్మ, శ్రీను, మల్లయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రామారావు దొర, రాజబాబు, నెహ్రూ, వెంకటేశ్వర్లు, అనిల్, రాజు, నారాయణ, దుర్గారెడ్డి పాల్గొన్నారు.

భారీ అన్నసమారాధన


భక్తులకు భోజనాలు వడ్డిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

అరకులోయ రూరల్: వేంకటేశ్వర స్వామి కల్యాణ వేడుకల్లో భాగంగా మండల కేంద్రంలోని వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో శనివారం భారీ అన్నసమారాధన జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 2వేలకు పైగా భక్తులు వచ్చి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసినట్టు ఆలయ కమిటీ, ఉత్సవ కమిటీ చైర్మన్‌లు రఘునాథ్, అప్పలరాం చెప్పారు. కమిటీల సభ్యులు రామరావు, హరి, కృష్ణారావు, బాబూరావు, అర్జున్, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి జాంకారమ్మతల్లి ఉత్సవాలు


జాంకారమ్మతల్లి రాతి విగ్రహం

సాక్షి, పాడేరు: వనుగుపల్లి పంచాయతీలోని బిరిమిశాల ఘాట్‌లో కొలువుదీరిన గిరిజనుల ఆరాధ్యదేవత జాంకారమ్మతల్లి ఉత్సవాలను ఆదివారం నుంచి ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. మంగళవారం వరకు మూడు రోజుల పాటు జాంకారమ్మతల్లి ఉత్సవాలు జరగనున్నాయి. అలాగే ఇదే పంచాయతీలోని బందపొలం గ్రామంలో ఆదివారం నుంచి మోదకొండమ్మతల్లి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి.రెండు గ్రామాల్లో గ్రామదేవతల పండగతో వనుగుపల్లి పంచాయతీలో సందడి నెలకొంది.

రాయితీపై వరి విత్తనాలు

రాజవొమ్మంగి: రానున్న ఖరీఫ్ సీజన్‌కు చెంది రాయితీపై ప్రభుత్వం సరఫరా చేయనున్న వరి విత్తనాల కోసం రైతులు సమీపంలోని రైతు భరోసా కేంద్రాల్లో రిజిస్టర్ చేయించుకోవాలని వ్యవసాయాధికారి రమేష్‌నాయుడు కోరారు. ఈ నెల 25వ తేదీ లోగా ఆధార్‌కార్డు, పట్టాదార్ పాస్‌పుస్తకాన్ని ఆర్బీకేలోని సహాయ వ్యవసాయ సిబ్బందికి చూపించి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

ఏవోగా రవీంద్ర బాధ్యతల స్వీకరణ



చింతపల్లిరూరల్: స్థానిక మండల పరిషత్ పరిపాలన అధికారిగా (ఏవో)గా రవీంద్ర శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఈయన విశాఖపట్నం జిల్లా పరిషత్ కార్యాల యంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేసి పదోన్నతపై ఏవోగా బాధ్యతలు స్వీకరించారు.

మెడికల్ క్యాంప్ పై సమీక్ష

చింతపల్లిరూరల్: ది ఎబిలిటి పిపుల్ అను స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మెడికల్ క్యాంప్ పై సోమవారం మండల పరిషత్ కార్యలయంలో సమావేశం నిర్వహించనున్నట్టు ఎంపీడీవో లాలం సీతయ్య తెలిపారు. సమావేశానికి పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్‌లు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


లక్కవరపేటలో గ్రామస్తులకు సంక్షేమ పథకాల బ్రోచర్లను పంపిణీ చేస్తున్న పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

గూడెంకొత్తవీధి: ప్రజా సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయమని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు.గూడెంకొత్తవీధి మండలం లక్కవరపేట సచివాలయం పరిధిలోని గరికబంద, పోతురాజుగుమ్మలు, లింగవరం, నేరెళ్లబంద, పెదకొండ, సంపంగిగొంది ఎర్రచెరువులు, తూరుమామిడి గ్రామాల్లో శనివారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో 213 గడపలను ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి సందర్శించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. మిషన్ కనెక్ట్ పాడేరు కార్యక్రమంలో భాగంగా కనీస అభివృద్ధికి నోచుకోని గిరిపల్లెలను గుర్తించి ఆగ్రామాల అభివృద్ధికి అవసరమైన చర్యలను తీసుకుంటున్నామన్నారు. ప్రధానంగా రహదారులు, రవాణా, సమాచార వ్యవస్థ, విద్య, వైద్యం, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. నేరెళ్లబందనుంచి సాగుల వరకూ రహదారి నిర్మాణానికి ప్రభుత్వం రూ.4.30 కోట్ల నిధులను విడుదల చేసిందన్నారు.ఇప్పటికే మెటల్ నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు.గిరిజన ప్రాంతాల్లో పూర్తిగా డోలీమోతలను నివారించడంతోపాటు మాతాశిశుమరణాల నివారణకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతుందన్నారు. ఎంపీపీ బోయినకుమారి, వైస్ఎంపీపీ దేవుడు, మండల ఇన్‌చార్జి పోతురాజు, కృష్ణమూర్తి, సత్యనారాయణ, సర్పంచ్‌లు వీరేంద్రప్రసాద్, నాయకులు గిరిప్రసాద్, గంగాధర్, అంజి, రమేష్, మత్స్యరాజు, రామారావు, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.


ముంచంగిపుట్టులో మాట్లాడుతున్న ఎంపీపీ సీతమ్మ

ప్రభుత్వ పాలనపై ప్రజల్లో అపార నమ్మకం

ముంచంగిపుట్టు: ప్రభుత్వ పాలనపై ప్రజాల్లో అపార నమ్మకం ఉందని ఎంపీపీ అరిసెల సీతమ్మ అన్నారు. మండలంలో 23 పంచాయితీల్లో గత నెల రోజులుగా నిర్వహించిన జగనన్నతోనే మా భవిష్యత్తు కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి జగనన్న స్టిక్కర్లు అతికించి,18 సచివాలయాల పరిధిలో 60 పుస్తాకలతో ప్రజా అభిప్రాయం సేకరించారు. శనివారం ఆ పుస్తకాలను ఎమ్మెల్యే చెట్టి పాల్గుణకు మండల వైసీపీ నేతలు పంపించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సీతమ్మ మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వ పాలన పట్ల ప్రతి గడపలో విశేష అదరణ లభిస్తుందన్నారు. రానున్నది జగనన్న ప్రభుత్వమే నని స్పష్టం చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు పి.మల్లికార్జున్, సర్పంచ్ నరసింగరావు, ఎంపీటీసీ సుబ్బలక్ష్మీ, నేతలు జయదేవ్, సన్యాసిరావు,తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

క్రీస్తు బోధనలు ఆచరణీయం

అరకులోయ రూరల్: మండల కేంద్రంలో బెరాక ప్రార్థన చర్చిలో జరిగిన విరామ బైబిల్ తరగతులు ముగిశాయి. ఈ సందర్భంగా పాస్టర్ స్టీఫెన్ ఆధ్వర్యంలో పట్టణంలో శనివారం క్రైస్తవ సువార్త ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మానవాళికి ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయమన్నారు. ప్రతి ఒక్కరూ దేవుని మార్గంలో ప్రయాణించాలన్నారు. యువత సేవా కార్యక్రమాలపై దృష్టి సారించాలన్నారు. విరామ బైబిల్ కార్యక్రమంలో అరకులోయ, అనంతగిరి, డుంబ్రిగుడ మండలాల నుంచి బెరాక సంస్థ అనుబంధ సంఘాల నుంచి సుమారు 400 మందికి పైగా యువతీ యువకులు పాల్గొన్నట్టు తెలిపారు. సంస్థ ప్రతినిధులు ఎం.సుబ్బారావు, ఎం.బి. చిన్న, నగేష్, దాసు, తదితరులు పాల్గొన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న క్రైస్తవ సంఘం నాయకులు

బీమా చెక్కు పంపిణీ

వీఆర్ పురం: రామావరం గ్రామంలో గత నెల ఫిట్స్‌తో మృతి చెందిన సోలా మల్లికార్జునరావు కుటుంబానికి వైఎస్సార్ బీమా తొలిదఫా నగదు రూ.10 వేలను శనివారం ఎంపీపీ కారం లక్ష్మీ, పంచాయతీ కార్యదర్శి టి.తాతారావు చేతుల మీదుగా అందచేశారు. సర్పంచ్ కారంబుచ్చమ్మ, కన్వీనర్లు ముత్యాలరావు, లక్ష్మణరావు, గృహ సారథులు రమేష్, పులి ధర్మరాజు, నాగులు, సతీష్, భైరాగీ తదితరులు పాల్గొన్నారు.


మల్లికార్జునరావు కుటుంబ సభ్యులకు బీమా నగదును అందచేస్తున్న దృశ్యం

ఉత్సాహంగా క్రికెట్ టోర్నీ

గంగవరం : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న కలుముల కామరాజు మెమోరియల్ క్రికెట్ టోర్నీ-6లో భాగంగా శనివారం తొలిరోజు ఆముదాలబంద- గొరగొమ్మి టీములు మధ్య పోటీ ఉత్సాహభరితంగా, ఉత్కంఠభరితంగా జరిగాయి. ఈ పోటీలో నిర్ణీత పది ఓవర్లుల్లో రెండు టీములు 66 పరుగులు చేయగా మ్యాచ్ టై అయింది. టోర్నీ నిర్వాహకులు సూపర్ ఓవర్ నిర్వహించగా ఆముదాలబంద టీమ్ విజేతగా నిలిచింది. భారీ వర్షాల కారణంగా టోర్నీ నిర్వహణ జాప్యం జరుగుతుందని క్రీడాకారులు సహకరించాలని నిర్వాహకులు కోరారు. తొలిరోజు విజయం సాధించిన టీములో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ సాధించిన క్రీడాకారుడు కృష్ణను కలుమల కళ్యాణ్ అభినందించి మెడల్, జ్ఞాపికను అందజేశారు.


క్రీడాకారుడు కృష్ణకు మెడల్, జ్ఞాపిక అందజేస్తున్న కళ్యాణ్ తదితరులు

ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం

కూనవరం: మండలంలోని టేకులబోరులో కీళ్ల వ్యాధి నిపుణుడు డాక్టర్ దత్తకుమార్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక ప్రశాంతి డిగ్రీ కాలేజీ ఆవరణలో నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఆయన మాట్లాడుతూ ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. కీళ్ల వ్యాధుల చికిత్స పట్ల అశ్రద్ధ చూపకుండా సరైె సమయంలో తగిన చికిత్స అందినట్లు అయితే బాధానుంచి త్వరగా ఉపసమనం పొందవచ్చన్నారు. పేదలకు తగిన వైద్య సహాయం అందించాలనే ఉద్దేశంతో ఈ వైద్యశిబిరాలు నిర్వహిస్తునట్టు ఆయన చెప్పారు. వైద్య శిబిరంలో సుమారు 80 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశామన్నారు.


రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ దత్తకుమార్

రేపటి నుంచి వేసవి విజ్ఞాన శిబిరాలు


వేసవి విజ్ఞాన శిబిరాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ శ్రీమన్నారాయణ

గంగవరం : స్థానిక శాఖా గ్రంథాలయంలో ఈనెల 8 నుంచి 11వ తేదీ వరకు నిర్వహించనున్న వేసవి విజ్ఞాన శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ శ్రీమన్నారాయణ చెప్పారు. ఈ మేరకు తహసీల్దార్ కార్యాలయంలో శని వారం జరిగిన కార్యక్రమంలో వేసవి విజ్ఞాన శిబిరాల పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. గ్రంథాలయాధికారి గంగాభవానీ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ నష్టపరిహారం


గ్రామసభలో రైతులతో మాట్లాడుతున్న ఆర్ఐ ఫయాజ్

గంగవరం : జాతీయ రహదారి నిర్మాణంలో ఇల్లు, భూములు కోల్పోయే రైతులకు వారి భూ రికార్డులు ఆధారంగా ప్రభుత్వం నష్టపరిహారం అందిస్తోంద ని మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఫయాజ్ బాషా(జిలానీ) అన్నారు. జడేరు సచివాయలం పరిధిలో ఏటిపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన గ్రామసభను ఆయన పరిశీలించారు. భూములు నష్టపోయే రైతులు తమ బ్యాంక్ ఖాతాలు, భూ రికార్డులను రెవెన్యూ సిబ్బందికి అందించాలన్నారు. వీఆర్వో వెంకన్నదొర మాట్లాడుతూ ఏటిపల్లి గ్రామంలో 29 గృహాలు, 13 మందికి చెందిన సుమారు ఐదు సెంట్లు భూమిని కోల్పుతున్నారని వీఆర్వో వివరించారు. రైతులకు నష్టపరిహారం అందించనున్నట్టు తెలిపారు.

ఘనంగా ఈశ్వరాంబ జయంతి


సత్యసాయిబాబా మందిరంలో బాల బాలికల నృత్య ప్రదర్శన

కశింకోట: కశింకోటలోని కోమటి వీధిలో ఉన్న ఆలయంలో సత్యసాయిబాబా మాతృమూర్తి ఈశ్వరాంబ జయంతి వేడుకలు శనివారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. బాల వికాస్ బాలబాలికలతో వారి తల్లిదండ్రులకు పాద పూజ చేయించారు. భజన, నృత్య, నాటికలు ప్రదర్శించారు. బాబా భజన మండలి కన్వీనర్ ముక్కా అప్పలనాయుడు, బాల వికాస్ గురువులు అవసరాల సీతా కామేశ్వరి, కోడూరి చిన్నమ్మలు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అన్నమాచార్య జయంతి


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న రత్నాకర్

అనకాపల్లిటౌన్ : పెంటకోట కన్వెన్షన్ హాలులో అన్నమాచార్య జయంతి శనివారం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైఎస్సార్‌సీపీ పార్లమెంట్ పరిశీలకుడు దాడి రత్నాకర్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వేలాది సంఖ్యలో సంకీర్తనలు రచించి తెలుగువారి ఖ్యాతిని ప్రపంచానికి అన్నమయ్య చా టారన్నారు. అన్నమాచార్య వాగ్గేయ వరదాయిని బృందం వ్యవస్థాపకుడు చక్రవర్తి పాల్గొన్నారు.

వరిలో విత్తన ఎంపికపై దృష్టి సారించాలి

మునగపాక : వరిలో విత్తన ఎంపికపై రైతులు దృష్టి సారించాలని అనకాపల్లి డీఆర్‌సీ ఏడీఏ దాసు కోరారు. వాడ్రాపల్లిలో శనివారం రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వరిలో విత్తన ఎంపికతో పాటు భూసార పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. తద్వారా మెరుగైన దిగుబడులు సాధించవచ్చన్నారు. పచ్చిరొట్ట ఎరువులను వినియోగించేటపుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించి సేంద్రియ ఎరువులపై దృష్టి సారించాలన్నారు. డీఆర్‌సీ ఏవో తులసీ మట్టి నమూనాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు, ఏవో జ్యోత్స్నకుమారి, ఏఈవో లక్ష్మి పాల్గొన్నారు.

రేపటి నుంచి సచివాలయాల వారీగా సమావేశాలు

అడ్డతీగల: ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ పథకాలపై ప్రజాప్రతినిధులతో కో-ఆర్డినేషన్ సమావేశాలను ఈనెల 8 నుంచి గ్రామ సచివాలయాల వారీ గా నిర్వహించనున్నట్టు ఎంపీడీవో కె.బాపన్నదొర తెలిపారు. ఈ మేరకు 17 గ్రామ సచివాలయాల పరిధిలో పనిచేస్తున్న సచివాలయ సిబ్బందికి, గ్రామ వలంటీర్లకు సర్పంచ్‌లు, ఎంపీటీసీలతో కో-ఆర్డినేషన్ సమావేశాలు నిర్వహించాలని ఆదేశించామన్నారు. ఈ మేరకు 8న అడ్డతీగల1, 2, డి.భీమవరం, వేటమామిడిలో, 10న గొంజోలు, కోనలోవ, గొరయ్యపేట లో, 12న దుశ్చర్తి, డి.రామవరం, రాయపల్లి, వీరవరంలో, 15 న గొంటువానిపాలెం, తిమ్మాపురంలో, గ్రామ సచివాలయాల్లో సమావేశాలు జరగనున్నట్టు పేర్కొన్నారు. 17 న ఎల్లవరం, ధాన్యంపాలెం, తుంగమడుగుల సచివాలయాల పరిధిలో సమావేశాలు నిర్వహిస్తారన్నారు.